ప్రజాశక్తి

శుక్రవారం 24 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు



అసైన్డ్‌పై కొలిక్కిరాని పరిశీలన

- అర్హులకు హక్కుపత్రాలు అందేనా?
- వాస్తవ లబ్ధిదారుల గుర్తింపులో తీవ్ర జాప్యం
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పంపిణీ చేసిన భూములు 42,393 ఎకరాలు
- ఇప్పటి వరకు గుర్తించిన భూములు 8,958 ఎకరాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అసైన్డ భూముల క్రమబద్ధీకరణకు ఉద్ధేశించిన పరిశీలన ఇంత వరకు కొలిక్కి రాలేదు. ఆగస్టు నుంచి ఈ పరిశీలన జరుగుతున్నా ఇంకా పూర్తి కాలేదు. అసైన్డ భూముల సాగులో పలు అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. పలు ప్రాంతాల్లో పేదలు సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారుల సహకారం, రాజకీయ ప్రముఖులు అండదొండలతో ఇతరులు తమ అధీనంలోకి తీసుకున్నారు. కొన్ని దశాబ్దాలుగా పేదలకు ఆయా ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములు చాలా వరకు వారి అధీనంలో లేవు. గుంటూరు జిల్లాలో 6518 ఎకరాలు పంపిణీ చేయగా కేవలం 648 మంది ఎకరాలు మాత్రమే వాస్తవ లబ్ధిదారుల చేతుల్లో ఉన్నాయి. పల్నాడు జిల్లాలో 35,875 ఎకరాలు పంపిణీ చేయగా కేవలం 8,310 ఎకరాలే లబ్ధిదారుల చేతుల్లో ఉన్నట్టు గుర్తించారు. మిగతా వాటికి వాస్తవ లబ్ధిదారులు కాకుండా ఇతరుల చేతుల్లో ఉన్నాయి.

ప్రధానంగా పల్నాడు జిల్లాలోని వినుకొండ, మాచర్ల, గురజాల, పెదకూరపాడు నియోజకవర్గాల్లో అసైన్డ్ భూములు పెద్ద ఎత్తున చేతులు మారాయి. రికార్డుల్లో అనుభవదారుల పేర్లుకూడా గల్లంతయ్యాయి. పేదల భూములు పెద్దల చేతుల్లోకి వెళ్లినా వీటిపై ఎటువంటి చర్యలూ లేవు. అసైన్డ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయనే అంశంలో రెవెన్యూ అధికారులు కొంతకాలంగా చేపట్టిన సర్వే కొలిక్కి రాలేదు. చాలా భూములను రెవెన్యూ అధికారుల ద్వారా సంబంధిత అక్రమార్కులు ఆన్‌లైన్‌లో మార్పులు చేయించుకున్నారు. గుర్తించిన భూములకు తప్ప మిగతా వాటికి సంబంధించిన భూ రికార్డుల్లో అనుభవదారుల పేర్లు కూడా సరిగా లేవు. కొన్ని భూములు చెరువులు, కుంటల పరిధిలో ఉన్నా రాజకీయ అండదండలతో ఆయా ప్రాంతాల్లోని భూ స్వాములు సాగు చేసుకుంటున్నారు. అసైన్డ భూములు పొంది 20 ఏళ్లు దాటిన వారికి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఇటీవల కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది.

గుంటూరు జిల్లాలో 6518 ఎకరాలకు గాను 648 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 35,875 ఎకరాలకు గాను 8,310 ఎకరాలకు గాను

▶ 2లో

నకరికల్లు మండలంలో నేలకొరిగిన వరిపైరు

రైతులకు ముసురు భయం

పలు మండలాల్లో మోస్తరు నుంచి భారీ వానలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల గురువారం గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షం వల్ల ఇప్పటికప్పుడు పెద్దగా ఇబ్బంది లేకున్నా ఎక్కువ రోజులు కొనసాగితే పంటలకు నష్టం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరికోతలు ప్రారంభం అవుతున్నాయి. జులై మొదటి వారంలో వెద పద్ధతిలో సాగు చేసిన పైరు కోతలకు సిద్ధమైంది. ప్రధానంగా కొల్లిపర ప్రాంతంలో కోతలు ఇప్పటికే ప్రారంభించారు. ఈపరిస్థితుల్లో మరో మూడు రోజులపాటు కోస్తా ప్రాంతంలో భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడించడంలో రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రధానంగా చేతికి అందివచ్చిన పత్తికి కూడా నష్టం ఉంటుందని చెబుతున్నారు. ఒక మోస్తరు వర్షమైతే పెద్దగా నష్టం ఉండదని భారీవర్షం కురిస్తే పత్తిపై పూత, కాయలు, తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలపాలవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈనెల 15 వరకు పంటలు బెట్టకు వచ్చి ఇబ్బంది పడుతున్న రైతులకు నాలుగు రోజులుగా అడపాదడపాగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో పైర్లకు ఊపిరి పోశాయి. బెట్టకువచ్చిన పొలాలుకొంత మేరకు తెప్పరిల్లాయి. పైర్లకు జీవకళ వచ్చింది. మొక్కలు బతుకుతాయో లేదో అని కంగారు పడిన ప్రాంతాల్లో ఇప్పటివరకు కురిసిన వర్షాలు మేలు చేకూర్చాయి. మరోవైపు ఇప్పటికే రెండ్రోజులుగా మరో మూడ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందనే సమాచారంతో రైతులు కంగారు పడుతున్నారు.

బుధవారం సాయంత్రం నుంచిగురువారం ఉదయం వరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కురిసిన వర్షపాతం వివరాలు.. పల్నాడు జిల్లా రాజుపాలెం 47.8 మిల్లీమీటర్లు, నర్సరావుపేట 42.8, పిడుగురాళ్ల 31.4, సత్తెనపల్లి 29.4, రొంపిచర్ల 25.2, చిలకలూరిపేట 18.6, నాదెండ్ల 16.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లా చేబ్రోలులో 32.2 మిల్లీ మీటర్లు, వట్టిచెరుకూరు 26.4, కాకుమాను 18.8, ఫిరంగిపురం 15.6, గుంటూరుపశ్చిమ 13.8, ప్రత్తిపాడు 12.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

సురక్ష రోగులకు చికిత్సల్లో జాప్యం

- జిజిహెచ్‌లో గంటల తరబడి ఎదురుచూపులు
- సూపరింటెండెంట్‌కు రోగులు, ఆశాల ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిజిహెచ్ వద్ద రోగుల నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు వచ్చే రోగులకు ఇక్కడి డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఆరోగ్య మిత్రలు చుక్కలు చూపిస్తున్నారని ఆశ కార్యకర్తలు, రోగులు, వారి సహాయకులు గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు మొరపెట్టుకున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చిన తాము సాయంత్రం 4.30 గంటల వరకు ఆస్పత్రిలో వేచి ఉండాల్సి వస్తోందని వాపోయారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నుంచి సిఫార్సుల మేరకు జిజిహెచ్‌కు వారం రోజుల నుండి రోగులు భారీగా వస్తున్నారని, వీరికి సత్వరం చికిత్సలు చేయకుండా గంటల తరబడి జాప్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. పరీక్షలు, చికిత్సల్లో జాప్యం వల్ల ఆహార పానియాలకూ అవస్థ పడుతున్నామని చెప్పారు. సురక్ష శిబిరం, సమాచార

▶ 2లో

సర్దిచెప్పాల్సిందిపోయి హతమర్చారు..

కుటుంబ కలహాలతో ముగ్గురి హత్య

పల్నాడు జిల్లా కోనంకిలో దారుణం

వార్త మెయిన్‌లో

చెక్ చేస్తానంటూ ట్రాన్స్‌ఫర్

వ్యాపారుల ఫోన్‌పే నుండి డబ్బులు కాజేసిన కేసుల్లో యువకుడు అరెస్టు

2లో

వర్సిటీలో ఐదేళ్ల లా కోర్సు

ఎల్ఎల్‌బి బ్రోచర్‌ను ఆవిష్కరించిన వీసీ పి.రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కాబోతున్న ఐదేళ్ల లా కోర్స్‌కు సంబంధించి వివరాలతో కూడిన బ్రోచర్‌ను వీసీ పి.రాజశేఖర్ గురువారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల తర్వాత వర్సిటీలో ఎల్ఎల్‌బి కోర్సును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పేరుతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదికి బిఎ ఎల్ఎల్‌బి హానర్స్, బిబిఎ ఎల్ఎల్‌బి హానర్స్ కోర్సులు నిర్వహిస్తామని, ఒక్కొక్క దానిలో 60 సీట్లు చొప్పున మొత్తం 120 సీట్లు ఉంటాయని చెప్పారు. అడ్మిషన్ల నిమిత్తం ఏపీ లా సెట్ నవంబర్ 17 నుంచి కౌన్సిలింగ్ ప్రారంభించిందని, 25వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే వెబ్ ఆప్షన్స్ ద్వారా ఐదేళ్ల న్యాయవిద్య కోసం వర్సిటీలోని క్యాంపస్ కళాశాలలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఒకవేళ ఎవరైనా ఈ విద్యా సంవత్సరంలో ఏపీ లా సెట్

▶ 2లో

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రాధాన్యతగల నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రాధాన్యతా భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. దీనిపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సమీక్షించారు. హెల్త్ క్లినిక్‌లు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం బాగా పూర్తి చేశారని అభినందించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎఇ చిన్న సుబ్బారాయుడు, గృహనిర్మాణం, డ్వామా పీడీలు పీడీ వేణుగోపాల్‌రావు, జోసఫ్‌కుమార్, డీఎంహెచ్‌ఓ రవి పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా జాగ్రత్తగా క్లెయిమ్స్ పరిశీలన చేసి పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. క్లెయిమ్స్, ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫారం-7 దరఖాస్తులను ఎలా డిస్పోజ్ చేస్తున్నారు? ఏమేమి చెక్ లిస్ట్ పెడుతున్నారు? అనేది జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఏఈఆర్‌ఓలు, ఈఆర్‌ఓల వద్దనున్న క్లెయిమ్స్‌లను ఫైలింగ్, డాక్యుమెంటేషన్, అక్నాలెజ్మెంట్‌లతో డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ప్రణాళిక తయారపై పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష పథక పాఠశాల, సముదాయ, మండల ప్రణాళికల తయారీ రాష్ట్ర అధికారి పి.నిరంజన్ గురువారం పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. నరసరావుపేట, నకరికల్లు మండల విద్యాశాఖ కేంద్రాల్లో విద్యా ప్రణాళిక తయారీ, నరసరావుపేటలోని తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, నకరికల్లు జెడ్‌పి పాఠశాలలను సందర్శించారు. గ్రామ సభ నిర్వహించి అందరి సలహాలు, సూచనలు, మండల, పాఠశాలలకు అవసరమైన అన్ని అంశాలను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ఎఎస్ఒ పద్మారావు, ఎపిఒ శంకరరాజు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నాదెండ్ల

వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల హక్కుల పరిరక్షణ పోరం ఆఫ్ ఇండియా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని గణపవరంలో ఉన్న శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జెడ్‌పి పాఠశాలలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారుల చట్టం గురించి తెలియజేసేందుకు పౌర సరఫరాల శాఖ నవంబర్ 22 నుంచి డిసెంబర్ 8వ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహస్తుందన్నారు. కొనుగోలు చేసిన వస్తువుపైన నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలలో తేడాలుంటే నష్టపరిహారాన్ని కోర్టును ఆశ్రయించి పొందవచ్చని చెప్పారు. హైస్కూల్లో ఉన్న వినియోగదారు క్లబ్‌కు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా ఫోరం ద్వారా అందిస్తామని చెప్పారు. వినియోగదాల క్లబ్ ఇన్‌ఛార్జి బాజీ బాబు మాట్లాడుతూ ప్రతి ఆహార వస్తువు ప్యాకింగ్‌పై ఫుడ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫైడ్ చేసుకుంటుందని, వాటినే తీసుకోవాలని సూచించారు. అనంతరం హెచ్‌ఎం ఐ.కృష్ణా నాయక్ మాట్లాడారు.

చెక్ చేస్తానంటూ ట్రాన్స్‌ఫర్

వ్యాపారుల ఫోన్‌పే నుండి డబ్బులు కాజేసిన కేసుల్లో యువకుడు అరెస్టు - రూ.8.67 లక్షలు స్వాధీనం - రూ.2.26 లక్షలు సీజ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు

ఫోన్‌పే యాప్ ద్వారా పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని పలువురు వ్యాపారులు వద్ద ఆర్థిక మోసాలకు పాల్పడి రూ.11.19 లక్షలు కాజేసిన యువకుణ్ణి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుండి రూ.8.67 లక్షలు స్వాధీనం చేసుకోవడంతోపాటు బ్యాంకు ఖాతాలోని రూ.2.26 లక్షలను సీజ్ చేశారు. ఈ మేరకు వివరాలను నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి గురువారం వెల్లడించారు. రాజుపాలెం మండలం అంచులవారిపాలేనికి చెందిన వేపూరి శరత్‌బాబు ఇంటర్మీడియట్ చదువుతూ మధ్యలోనే ఆపేశాడు. ఆన్‌లైన్ బెట్టింగులు, ఇతర వ్యసనాలకు అలవాటుపడి డబ్బుల కోసం అడ్డదారులు తొక్కడం మొదలుపెట్టాడు. రద్దీగా ఉండే దుకాణాల వద్దకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేసిన అనంతరం తన ఖాతాలో డబ్బులు లేవని తన బంధువులు ఫోన్‌పే చేస్తారని వ్యాపారులను నమ్మించేవాడు. ముందు ఒక రూపాయి పంపించాలని వ్యాపారులకు చెప్పేవాడు. వారు పంపించే క్రమంలో వారి పిన్ నంబర్‌ను గమనించి ఆ తర్వాత డబ్బులు వచ్చాయో లేదో చెక్ చేస్తానంటూ దుకాణదారుల ఫోన్ తీసుకుని దాని నుండి డబ్బులను తనకు సంబంధించిన బెట్టింగ్ రాయుళ్లకు పంపించుకుని క్షణాల్లో అక్కడి నుండి ఉడాయించేవాడు. ఈ విధంగా పల్నాడు జిల్లా నరసరావుపేట, వినుకొండ, ఈపూరు, శావల్యాపురం, నాదెండ్ల, బండ్లమోటు, గురజాల, మాచర్ల, రెంటచింతల, బాపట్ల జిల్లా వెదుళ్లపల్లి, గుంటూరు జిల్లా లాలాపేట, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, టంగుటూరు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో నిందితుడు వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వినుకొండ సిఐ ఎస్.సాంబశివరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. విచారణలో తాను చేసిన నేరాలను శరత్‌బాబు అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలకు గురైతే చెప్పండి

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం కానీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోన్లు ఇవ్వరాదని, ఫోన్ పే పాస్‌వర్డ్ ఎదుటివారికి కనపడే విధంగా టైప్ చేయొద్దని సూచించారు. బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని ఖాతా వివరాలు ఓటిపి వంటివి ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదన్నారు. ఒకవేళ ఎవరైనా ఆన్‌లైన్ మోసానికి గురై నగదు కోల్పోతే తక్షణమే సైబర్ క్రైమ్ హెల్ప్ డెస్క్ 1930 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు చెప్తే బాధితుని ఖాతా నుండి నగదు ఏ ఖాతాకు బదిలీ అయ్యాయో ఆ ఖాతాను డబ్బులు ఏ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాయో తెలుసుకొని ఆ ఖాతాను ఫ్రీజ్ చేసి బాధితునికి నగదును వెనక్కి ఇప్పిస్తామని తెలిపారు.

అసైన్డ్‌పై కొలిక్కిరాని పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంగా 9 వేల మంది అర్హులు ఉన్నట్టు తెలిసింది. ఈ భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం, 1బి రిజిస్టర్, అడంగల్, వెబ్ ల్యాండ్‌లో వాస్తవ లబ్ధిదారుని వివరాలు ఉన్నాయా అనే విషయంపై పరిశీలన జరుగుతోంది. వాస్తవ లబ్ధిదారులు జీవించిలేకపోతే వారి వారసులు అనుభవదారులుగా ఉన్నారా? లేదా? అనే గుర్తించే ప్రక్రియ పూర్తి కాలేదు. అర్హులైన వారసులుంటే అందుకు సంబంధించి డాక్యుమెంట్లతో సహా వివరాలను జిల్లా స్థాయి కమిటికి పంపాలి. జిల్లాస్థాయి కమిటీ ఆమోదం తరువాత సంబంధిత అనుభవదారులు, లేక వారసులకు హక్కు పత్రాలు ఇవ్వనున్నారు. అయితే వాస్తవ లబ్ధిదారులు లేకపోతే ఎవరు అనుభవంలో భూమి ఉందో వారి వద్ద కొంత ఫీజు తీసుకుని హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవ లబ్ధిదారుల నుంచి భూములు కొనుగోలు చేసిన వారు బిపిఎల్ పరిధిలో ఉన్నవారైతే రిజిస్ట్రేషన్ విలువ చెల్లిస్తే వారికి హక్కు పత్రాలు అందిస్తారు. బిపిఎల్ పరిధిలో లేని వారైతే పట్టా రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఒక వేళ సంబంధిత వ్యక్తి 2013 భూసేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువలకు రెండున్నర రెట్లు చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామంటున్నారు. వీటిపై ఇంకా స్పష్టమైన ఉత్తర్వులు రావాల్సి ఉంది.

వర్సిటీలో ఐదేళ్ల లా కోర్సు

(మొదటి పేజీ తరువాయి)

రాయక పోయినా, ర్యాంకు సాధించి కళాశాలలో సీటు పొందలేకపోయినా వారికి ఈ విశ్వవిద్యాలయంలో మిగిలిన సీట్లని కేటాయిస్తామని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పాటు పదవిలో కొనసాగుతున్న, పదవీ విరమణ చేసిన న్యాయ నిపుణులు, న్యాయమూర్తులు తమ అనుభవాలను అందించే విశేష అవకాశం ఉందని, ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ సదుపాయమూ ఉందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.జయశ్రీ, డాక్టర్ గౌరీ, డాక్టర్ రమణ, డాక్టర్ సతీష్, డాక్టర్ కిషోర్, ఎస్.చంద్రశేఖర్, అభిలాష్, శశికిరణ్ పాల్గొన్నారు.రి

సురక్ష రోగులకు చికిత్సల్లో జాప్యం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాన్ని దీంతో సూపరింటెండెంట్ తనిఖీ చేశారు. అక్కడ వంద మందికి పైగా రోగులు ఉండటంతో వారితోపాటు ఆరోగ్య మిత్రలను వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. పరీక్షలు చేయించకుండా ఎందుకు అలసత్వం వహిస్తున్నారని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు అవసరమైన వేలిముద్రలు వేయించి సకాలంలో వారిని ఇళ్లకు పంపాలని సూచించారు. ఆరోగ్య మిత్రులను పెంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిత్రలను మార్చాలని చెప్పారు. రోగులకు భోజనవసతి ఏర్పాటు చేయాలన్నారు.

లబ్ధిదార్లకు మెగా చెక్కు ను అందిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, పల్నాడు కలెక్టర్ శివశంకర్

539 మందికి రూ.4.98 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వై.యస్.ఆర్ కళ్యాణమస్తు మరియు వై.యస్.ఆర్ షాదీ తోఫా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10,511 మంది మహిళల తల్లుల ఖాతాలో నేరుగా డి.బి.టి పద్ధతిలో రూ.81.64 కోట్లను జమ చేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ మీట నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా గ్రామీణ అభివృధి సంస్థ ఆద్వర్యములో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ హెనీ క్రిస్టినాతో కలసి స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని యస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో వీక్షించారు. పల్నాడు జిల్లాలో షెడ్యూల్ కులాలకు సంబంధించి 249 మంది లబ్ధిదారులకు రూ.2.49 కోట్లు, కులాంతర వివాహం చేసుకున్న ఎస్సీలకు సంబంధించి 8 మందికి రూ.9.60 లక్షలు, ముగ్గురు వికలాంగులకు రూ.4.50 లక్షలు, ఎస్టీలకు సంబంధించి 58 మందికి రూ.58 లక్షలు, కులాంతర వివాహం చేసుకున్న షెడ్యూల్ తెగలకు 6 మందికి రూ.7.20 లక్షలు, వెనుకబడిన తరగతులకు చెందిన 9 మందికి రూ.4.50 లక్షలు, కులాంతర వివాహం చేసుకొన్న వెనుకబడిన తరగతుల వారికి సంబంధించి 148 మందికి రూ.1.11 కోట్లు, మైనారిటీలకు 52 మందికి రూ.52 లక్షలు, భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి ఆరుగురికి రూ.40, మొత్తంగా 539 మందికి రూ.4.98 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలూ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, డి.టి.డబ్ల్యూ. వరలక్ష్మి, లబ్దిదారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అరికట్టాలి

ఐజికి కార్పొరేటర్ స్మితా పద్మజ వినతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ డివిజన్ పరిధిలోని స్వర్ణభారతి నగర్, మిషన్ ఫారం, రామాంజనేయులు కాలనీ, రాజీవ్ గృహ కల్ప తదితర కాలనీల్లో గంజాయి, మత్తుపదార్థాలను అమ్ముతున్నారని, కావున వాటిని నివారించాలని కార్పొరేటర్ బి.స్మితా పద్మజ కోరారు. ఈమేరకు గురువారం ఐజికి వినతిపత్రం అందచేశారు. డివిజన్ పరిధిలో మున్సిపల్ హైస్కూల్, గురుకుల పాఠశాల, వివిధ కాలేజిలకు వెళ్లే విద్యార్థులు, యువత ఎక్కువగా ఉన్నారన్నారు. అదే ప్రాంతంలో నివశిస్తున్న కొంతమంది యువత గంజాయిని చిన్న ప్యాకెట్లుగా చేసి ఈ ప్రాంతంలో యువతకు ఇస్తూ బానిసలుగా మారుస్తూ వారిని అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని తెలిపారు. మత్తుకు బానిసలుగా మారి, మత్తులో ఉరివేసుకొని తనువు చాలించారని, తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారన్నారు. కావున గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు.

తాడికొండలో గుజరాత్ ఐఎఎస్ అధికారి పర్యటన

డ్వాక్రా సభ్యులతో మాట్లాడుతున్న ఐఎఎస్ ఆఫీసర్ ఎం. పుష్పలత

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని పాములపాడు, పొన్నెకల్లు గ్రామాల్లో డ్వాక్రా గ్రూపుల అభివృద్ధి పర్యటనలో భాగంగా గురువారం గుజరాత్ ఐఎఎస్ ఆఫీసర్ ఎం. పుష్పలత పర్యటించారు. ఈ సందర్భంగా చైతన్య, శ్రీకీర్తి, జోసఫ్ యస్ హెచ్ జీ లలో డ్వాక్రా గ్రూపుల యొక్క జీవనోపాధి, యూనిట్లను పరిశీలించారు. పుష్పలత మాట్లాడుతూ తాడికొండ మండల మహిళలు అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళడం తనకు బాగా నచ్చిందని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయ సంఘాల విభాగంలో తాడికొండ డ్వాక్రా మహిళల పనితీరు మొదటి స్థానంలో ఉందని, ద్వాక్రా సంఘాల పని తీరు మెచ్చి చైతన్య గ్రామ సమైఖ్య కు రూ.5000 నగదును బహుమతిగా అం దిం చారు. జోసఫ్ మహిళా గ్రూప్ ను అభి నందిస్తూ వారికి రూ.3000 నగదును అందజేశారు. గ్రామాల్లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ లలో గల డ్వాక్రా గ్రూపుల వివరాలు వారు పొందిన రుణాలు, బ్యాంక్ వారు వేస్తున్న వడ్డీలను పరిశీలించారు. కార్యక్రమంలో విజయవాడ డిజిఎం కేశవ, గుంటూరు డిపిఎమ్ జె. రాంబాబు, మంగళగిరి ఎసి రాజ్యలక్ష్మీ తాడికొండ ఎపిఎం సాంబశివరావు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

సిఐ రామారావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నెల్లూరు సిఐ దివంగత రామారావు విధి నిర్వహణలో అందించిన సేవలు చిరస్మరణీయమని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం మన్నవలో ఆయన స్వగృహంలో గురువారం సిఐ రామారావుకు ఏర్పాటుచేసిన స్మారక సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి రోశయ్య, రామారావు కుటుంబ సభ్యులు చేతుల మీదుగా స్కూలు విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 19,110
మిర్చి ఎగుమతి	: 19,085
మిర్చి నిల్వ	: 10,725

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 24,000
341	12,500 - 22,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 23,000
బడిగి	8,000 - 24,000
దేవనూరు డీలక్స్	13,500 - 20,000
తాలుకాయలు	6,500 - 11,000
ఎసి	
334	13,000 - 21,500
నెం.5	8,500 - 12,500
341	13,000 - 19,000
తేజ	9,000 - 24,000
బడిగి	14,000 - 17,000
దేవనూరు డీలక్స్	15,000 -15,500
తాలుకాయలు	6,500 -11,000

మాట్లాడుతున్న చైర్మన్ భక్త పాల్

హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రాధాన్యతను తెలియజేయాలి

ప్రజాశక్తి - తెనాలి

హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలని మానవ హక్కుల మండలి రాష్ట్ర చైర్మన్ కొడాలి భక్త పాల్ అన్నారు. మానవ హక్కుల మండలి నూతన కమిటీల ఏర్పాటుకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా గురువారం తెనాలి వచ్చిన ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాలు, డివిజన్లు, మండ లాలలో కమిటీలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కమిటీల ద్వారా మానవ హక్కుల పై విస్తృత ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. ఉద్దేశపూర్వకంగా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం హెచ్ఆర్సీ తీసుకునే చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందింస్తామన్నారు. తద్వారా మానవ హక్కుల ఉల్లంఘనకు ఆస్కారం లేకుండా చూస్తా మన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దిడ్ల కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ పసుమర్తి జాకబ్, కొక్కిలిగడ్డ కిరణ్, గుంటూరు శ్రీరెడ్డి పాల్గొన్నారు.

సమన్వయకర్తల సమావేశం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి, రానున్న ఎన్నికల్లో పార్టీ పూర్వ వైభవం కోసం కషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ అన్నారు.గురువారం పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ అధ్యక్షతన అసెంబ్లీ సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న భారీ వర్షాల ప్రభావంతో నష్టపోతున్న రైతులు అన్నిరకాలుగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో పార్టీ భవి ష్యత్తు కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే భావన రెట్టింపయ్యేలా పార్టీ శ్రేణులు ప్రతిఒక్కరూ రానున్న ఆరు నెలలు కష్టపడాలని కోరారు. సమావేశంలో పొన్నూరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, చలికొండ రవిబాబు, పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి ఎలమంద, చేబ్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండంలనేని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-II ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
M.V.O.P.No. 476 / 2022

Between:
Om Prakash Mahto @ Om Prkash … PETITIONER.
And
Ch.Sankaraiah and TWO others …RESPONDENTS.

To,
R1. Ch Sankaraiah S/o Veeraiah, Driver of the Lorry bearing No. AP 16 TY 9749, R/o Khambampadu Village, Macherla Mandal, Guntur District.
R2. Guntupalli Maheswari W/o Venakta Gandhi, owner of the Lorry bearing No. AP 16 TY 9749, Resident of Door NO. 15-1-14, Nehru Nagar, Macherla town and Mandal, Guntur District

పై నెంబరు ఓ.పిలో మీరు1మరియు 2వ రెస్పాడెంటులు అయివుండి, మీకు పలుమార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 1మరియు 2వ రెస్పాడెంటులు అయిన మీకు పత్రికా ప్రకటన ద్వారా నోటిసు అమలు చేయుటకుగాను ది.30.11.2023వ తేదినకు తమరి హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తేదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

ఇట్లు
షేక్ కరిముల్లా
న్యాయవాది, నందిగామ
Cell :9949119011

In the court of the Hon'ble II Addl.Senior Civil Judge: Guntur
I.A No:161/2019 in O.S .No: 252/2015

Between:
Guntupalli Prameela Devi ….Petitioner/Plaintiff
And
Peddi Samba Siva Rao and Others ….Respondents/Defendants

To.
R-8: Peddi Padmavathi,
W/o.Late Venkateswara Rao,
R-9: Peddi Dhana Lakshmi,
D/o.Late Venkateswara Rao,
R-10: Katta Vijaya Lakshmi,
W/o.Vijaya Kumar,
All are R/o.Door No:4-14, Uppalapadu (Vil), Pedakakani(Md), Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం:161/2019 లో రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:04-12-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:04-12-2023

గుంటుపల్లి సాయి వరప్రసాద్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేటు,
గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: BAPATLA
E.P No. 17/2023
in
O.S No. 165/2008

Between :
Ancha Rattaiah ...Petitioner /D.Hr.
VS.
Prattipati Subba Ravamma & 3 Ors. .... Respondents/ J. Drs.

To
J: Dr.2, Kamepalli Radha Rani Alias Rani D/o (Late) Pitchaiah Chowdary, R/o Flat No. 102, Tarakarama Apartment, Opp. Vikas Inn Hotel, JKC College Road, Guntur.

ఈ నెంబరు E.Pలో J. Drs. పై D.Hr. డిక్రీ బాకీ వసూలు చేసుకొను నిమిత్తం అమలు షెడ్యూలు దాఖల ఆస్తిని Or .21 R.54 C.P.C ప్రకారం జప్తు చేయించి పిదప Or 21 R.66 C.P.C ప్రకారం J.Drs కి Sale Notice జారీ చేయించి పిదప Or.21R.64 C.P.C ప్రకారం కోర్టులో బహిరంగ వేలం జరిపించి D.Hr. డిక్రీ బాకీ వసూలు చేసుకొను నిమిత్తం ఈ E.P. ఇందున Or. 21 R. 22 C.P.C నోటీసు నిమిత్తం వాయిదా వేసియున్నారు. ఈ E.Pలో 2వ J.Dr. అయిన కామేపల్లి రాధారాణి, తండ్రి (లేటు) పిచ్చయ్య చౌదరి, R/o Flat No.102, తారకరామ అపార్టుమెంటు, opp. వికాస్ ఇన్ హోటల్, J.K.C కాలేజి రోడ్డు, గుంటూరు, నోటిసు నిమిత్తం వాయిదా ది. 19-12-2023 నకు వేసియున్నారు. మీరు ఆ రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ లేదా ప్లీడరు గారి ద్వారా కానీ కోర్టుకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యడల మిమ్ములను Ex-parte చేసి పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేదీ :- 19-12-2023.

ఇట్లు,
D.Hr. తరపు అడ్వకేటు,
Sri. Ch. Sarat Chandu, Advocate
BAPATLA- Cell No :- 9704214181.

మహారాజశ్రీ
6వ అదనపు జిల్లా జడి: మార్కాపురం
ఎం.వి.ఒ.పి. 36/2021

బిట్వీన్:
బొందిలి లలితా బాయి మరియు మరొకరు ..... పిటీషనర్స్
వర్సెస్
షేక్ సాధిక్ మరియు మరో ఇద్దరు ....రెస్పాండెంట్స్
ఆర్.1) షేక్ సాధిక్, తండ్రి: జానీ, ముస్లిం, వయసు: 50 సం॥లు, నివాసం: 22-12-171, చెక్కల బజారు, లాలాపేట, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా - 522003.

పైన తెలిపిన ఎం.వి.ఒ.పి. 36/2021 నందు 1వ ప్రతివాది అయినటువంటి షేక్ సాధిక్‌పై పై కోర్టు నందు క్లైం పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 1వ ప్రతివాది కోర్టుకు హాజరు కాలేదు. దరిమిలా పై కేసును 13-12-2023వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవు కానీ, నీ తరపు అడ్వకేట్ ద్వారా కానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 13-12-2023

మధిరె మల్లికార్జునరెడ్డి
న్యాయవాది, మార్కాపురం.

In The Court of The Prl Senior civil Judge of Bapatla .
E.P. No: 26/2022,
in
O.S.No : 40/2017.

Between :
Peddi Ramanjaneyulu S/o Rangaiah , Hindu age 58 years,R/o Nagulapadu (V) Pedanandipadu (M) Guntur (Dist) ...DHR.
And
Kakara parthi Sudhaker,S/o Venugopala Rao, Hindu age 61 Years ,R/o Pedanandipadu, Post and, Mandal,Guntur Dist ....JDR.

ఈ నెంబరు అమలులో JDR పై బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ప్రోనోటు దావా దాఖలు చేసుకొని ది: 6-7-2017న డిక్రీ పొందియున్నారు. దావాతో పాటు JDRతాలుకు ఆస్థికి I.A. No:240/2017 order 38 Rule 5 క్రింద జప్తు చేయించుకొనియున్నారు.ఆస్థిని వేలం వేయించమని ఈ అమలు దాఖలు చేసుకుని ఉన్నారు. అమలులో JDR కి Order 21, Rule 22 Notice నిమిత్తం ది. 1-12- 2023 నకు వాయిదా వేసి యున్నారు.ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు కు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్మల్ని expartee చేసి పరోక్షముగ తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ:1-12-2023

ఇట్లు,
CH. Nagaiah
Advocate Appapuram village,
Cel NO:9440740 812

మహారాజశ్రీ
6వ అదనపు జిల్లా జడ్జి: మార్కాపురం
ఎం.వి.ఒ.పి. 22/2021

ఆవుల రమణారెడ్డి ..... వాది
వర్సెస్
షేక్ సుభానీ మరియు ఇద్దరు ఇతరులు .... ప్రతివాదులు

టు,
1) షేక్ సుభానీ, తండ్రి: షరీఫ్, ముస్లిం, వయసు: 40 సం॥లు, నివాసం: ఇంటి నెం: 15-6-236, పాత గుంటూరు, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.
2) షేక్ మహమ్మద్ సాహెబ్, తండ్రి: సుభానీ, ముస్లిం, వయసు: 40 సం॥లు, నివాసం: 4-22-51/21, గౌతమ్‌నగర్, 2వ లైన్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఒ.పి. 22/2021 నందు 1వ మరియు 2వ ప్రతివాదులు అయినటువంటి 1) షేక్ సుభానీ, 2) షేక్ మహమ్మద్ సాహెబ్ లపై పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కటియున్నారు. అయిననూ 1వ మరియు 2వ ప్రతివాదులు కోర్టుకు హాజరుపడి ఉండలేదు. దరిమిలా పై కేసును 27-01-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం శ్రీయుత కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు నీవు/మీరు గానీ మీ తరపున అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 27-01-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

ప్రకటన

ప్రస్తుతం పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, సాంబశివ నర్ 1వ లైను నివాసి అయిన గాండ్ల బ్రహ్మారావు గారి కుమారుడు గాండ్ల సురేష్ అను వారు మాకు ఇచ్చిన వివరాల మేరకు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్లయింటు అయిన గాండ్ల సురేష గారి పేరిటకు వారి తల్లి గారైన గాండ్ల ధనలక్ష్మీ, వారి చెల్లి అయిన ముత్యాల పావని గార్లు తేది.13-04-2022న గిఫ్ట్ శెటిల్‌మెంటు దస్తావేజు నెం.3268/2022రును రిజిస్టరు చేసిన దరిమిలా సదరు ఆస్థి మా క్లయింటు అయిన గాండ్ల సురేష్ గారి స్వాధిననానుభవ హక్కుభుక్తములో యుండియున్నది. కావున నాటి నుండి సదరు ఆస్తికి మా క్లయింటు అయిన గాండ్ల సురేష్ గారు హక్కుదారులైయున్నారు. అయితే సదరు దస్తావేజు యొక్క లింకు దస్తావేజు నెం.838/1993 రు మరియు దస్తావేజు నెం.840/1993ర్ల ఒరిజినల్స్ ను మా క్లయింటు తేది:01-07-2023న జిరాక్సల నిమిత్తం షాపుకు వెళుతుండగా చిలకలూరిపేట ఎన్.ఆర్.టి సెంటర్ నందు పోయినవి. కావున సదరు దస్తావేజులను ఉపయోగించి అగ్రిమెంట్లు, తనఖాలు, దస్తావేజులు వగైరాలు సృష్టించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. సదరు దస్తావేజులు దొరికిన యెడల దిగువ అడ్రస్సు నందు యివ్వగలరు.

ప్రస్తుతం మా క్లయింటు యీ షెడ్యూలు ఆస్తిపై లోను నిమిత్తం (**SBI Bank బోయపాలెం శాఖ IFSC No.SBIN0021286**) నందు సంప్రదించి లోను తీసుకొనుచున్నారు. కావున యీ షెడ్యూలు ఆస్థి గురించి గాని, మా క్లయింటు హక్కుల గురించి గాని, సదరు దస్తావేజు గురించి గాని, తీసుకొను లోను గురించి గాని ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈరోజు నుండి ఏడు రోజులులోగా తమ అభ్యంతరములను రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలియజేయగలరు. లేని యెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు లోను తీసుకొనెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటుకు గాని బ్యాంకు గాని బద్ధపరచజాలవని తెలియజేయడమైనది.

సం/-దాసరి చిట్టిబాబు,
అడ్వకేట్,
చిలకలూరిపేట,
సెల్.నెం.9908061232

9వ రోజుకు పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

లీజు పేరుతో అక్రమంగా ఆక్రమించుకొని తమను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న పయనీర్ ఆటో మొబైల్స్ షాపు యజమాన్యం తక్షణమే ఖాళీ చేయాలని షాపు ముందే పెన్షనర్లు చేపట్టిన ధర్నా గురువారానికి 9వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన ఆందోళనకు అందరూ మద్దతివ్వడం తమకు నూతనోత్తేజాన్ని ఇస్తోందని, సమస్య పరిష్కారమయ్యేదాకా పోరాడతామని నాయకులు చెప్పారు. ఇప్పటికే యాజమాన్యాన్ని రెవెన్యూ అధికారులు పిలిచి హెచ్చరించారని, న్యాయం తమవైపే ఉందని చెప్పారు. యజ మాన్యంపై డీఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ధర్నాలో ప్రతాపరెడ్డి, డి.రామారావు, పురుషోత్తం లక్ష్మినారాయణ, ఎ.ప్రభుదాస్, రంగారెడ్డి, జియావుద్దీన్, మల్లేశ్వరావు, రమేష్ రామకోటయ్య, హనుమంతరావు, లియోరాజు, మురహరిరావు, నరసింహారావు, వెంకయ్య, నూర్‌మొహిద్దీన్, ఆర్‌విఆర్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని డాక్టర్ మ(రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యా శాఖాధికారి కె.లక్ష్మి గురువారం సందర్శించారు. అసెంబ్లీ నిర్వహణ తీరును పరిశీలించినానంతరం రికార్డులను తనిఖీ చేశారు. సిలబస్ పూర్తిపై హెచ్ఎం కె.సుధ, ఉపాధ్యాయులను వివరాలు అడిగారు. స్మార్ట్ టీవీలు ఉపయోగించి డిజిటల్ రూపంలో విద్యా బోధన చేయాలన్నారు. అన్నీ సబ్జెక్టుల వర్క్ బుక్స్, వర్డ్ టు వర్డ్ కరెక్షన్, నోట్‌బుక్స్ అన్నీ పరిశీలించాలని చెప్పారు. పాఠశాలకు హాజరవ్వని విద్యార్థుల పేర్లను ప్రత్యేక రిజిస్టర్‌లో రాయాలని, విద్యార్థులంతా మధ్యాహ్న భోజనం తినేలా చూడాలని సూచించారు.

వైఎస్ఆర్ జలకళ బోర్ వెల్ మోటార్లు, సోలార్ పరికరాల పంపిణీ

ప్రజాశక్తి-అచ్చంపేట

రైతుల కష్టాలు తీర్చేందుకు జగన్ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ జలకళ ద్వారా మంజూరైన బోర్ వెల్ మోటార్లు, సోలార్ పరికరాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 202 దరఖాస్తులు రాగా 190 బోర్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు 43 బోర్లు వేశామని తెలిపారు. వైఎస్ఆర్ జలకళ ద్వారా బోర్లు వేయించడమే కాకుండా మోటార్లు, అవసరమైన సోలార్ పరికరాలు అందజేస్తున్నట్టు చెప్పారు. అచ్చంపేట మండలం చెరుకుంపాలెంలో 5 బోర్లు, చింతపల్లి, వేల్పూరులో రెండేసి బోర్లు, కొత్తపల్లి, మదిపాడు, చల్లగరిగ, గ్రంథసిరి గ్రామాల్లో ఒక్కో బోర్న్ వేసినట్టు తెలిపారు. వారికి అవసరమైన మోటార్లు, సోలార్ పరికరాలు అందజేశారు. పంటల బీమా, మద్దతు ధరలూ కల్పించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టి.విజయప్రతాప్‌రెడ్డి, ఎంపిపి బి.భూక్య రజనీబాయ్ కృష్ణ నాయక్, నెల్లూరి చంద్రబాబు, ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపిపి జి.బాబు, ఏవో పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్ వీరబాబు పాల్గొన్నారు.

నరిసింగపాడులో వరి-చాప

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు మండలంలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఖరీఫ్‌లో వరి సాగుకు నీరివ్వకున్నా రైతులు బోర్ల కింద పంటలేశారు. ఈ క్రమంలో ఎన్నో వ్యయప్రయాసలకు గురయ్యారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో రైతుల కష్టంపై వర్షం నీళ్లు చల్లింది. గురువారం కురిసిన వర్షానికి, వీచిన గాలికి కోత, ముదురు పొట్ట దశల్లో ఉన్న వరిపైరు నేలవాలింది. మండలంలో 2357 ఎకరాల్లో వరిసాగవ్వగా ఎన్ని ఎకరాల్లో వరి నేలకొరిగిందో నిర్ధారణ కాలేదు.

ఉత్తమ ల్యాబుగా త్యాళ్లూరు జెడ్‌పి పాఠశాల

ప్రజాశక్తి - పెదకూరపాడు : రాష్ట్రస్థాయి సదస్సులో బెస్ట్ అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ కూడా ఉన్నట్లు ల్యాబ్స్ ఇన్‌ఛార్జ్ కె.వి సుబ్బారావు గురువారం తెలిపారు. సదస్సులో మొత్తం 577 పాఠశాలల ల్యాబ్స్ ఇన్‌ఛార్జులు, రాష్ట్రంలోని జిల్లా సైన్స్ అధికారులు పాల్గొన్నారు. విజయవాడలో ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మెయింటెన్స్, అటల్ డ్యాష్ బోర్డు లోని సమాచారం, టాస్క్ ఫోర్స్ టీం ఇచ్చిన రిపోర్టులు, అనేక ఇతర అంశాలు ఆధారంగా ప్రతి జిల్లా నుండి ఒక్కో బెస్ట్ స్కూల్‌ను ఎంపిక చేయగా పల్నాడు జిల్లా నుండి 75 త్యాళ్ళూరు హైస్కూల్ ఎంపికైంది. ఉన్నతాధికారులు నుండి పల్నాడు జిల్లా సైన్స్ ఆఫీసర్ మధుకుమార్, 75 త్యాళ్ళూరు ల్యాబ్స్ ఇన్‌ఛార్జి కె.వి సుబ్బారావు ప్రశంసాపత్రం అందుకున్నారు.

27, 28 తేదీల్లో మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నిరంకుశ, మతతత్వ బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడించేం లక్ష్యంలో భాగంగా కార్మిక, కర్షక, ప్రజా సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో 27, 28 తేదీల్లో విజయవాడలోని జింకనా గ్రౌండ్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎఐటియుసి, సిఐటియు, రైతు సంఘం, మహిళా, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సిపిఐ కార్యాలయంలో కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ బిజెపి పాలనంతా ప్రజావ్యతిరేక విధానాలతోనే సాగిందని, 44 చట్టాలను కాలరాసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చిందని, వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేయబూనుకుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతోందని, రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలనూ విస్మరించిందని మండిపడ్డారు. అయితే కేంద్రాన్ని నిలదీయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. కరువు కోరల్లో కూరుకుపోయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎన్.రామసుబ్బాయమ్మ, పి.వెంకటేశ్వర్లు, టి.బాబురావు, షేక్ సుభాని, పి.రామారావు, సిహెచ్.నిర్మల, కె.సాంబయ్య, కె.చెంచయ్య, కె.శరబయ్య, టి.సుభాని మేస్త్రి, సిహెచ్.నాగేశ్వరరావు, బి.భగత్‌సింగ్, బి.కోట్యానాయక్, ఎం.విల్సన్, కె.రోశయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మహాధర్నాను జయప్రదం కోసం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్లో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ సంఘాల నాయకులు ఎ.గోపాలరావు, ఎ.మారుతి వరప్రసాద్, కె.హనుమంత్ రెడ్డి, ఎ.ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, బి.కోటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు టి.మల్లయ్య, డి.యోహాను, కార్మికులు వీరకుమార్, పి.ఏసు, నరసింహారావు, జాను, ఇస్రాయేలు, విజయలక్ష్మి, లుధియమ్మ, గురవయ్య పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి, రైతు సంఘం నాయకులు ఎ.మారుతివరప్రసాద్, కె.రాంబాబు విలేకర్లతో మాట్లాడారు. ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే ధర్నాకు పల్నాడు జిల్లా నుండి అన్ని రంగాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యు.రాము, బి.శ్రీనివాసరావు, యు.రంగయ్య, డి.వరహాలు, జె.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, మల్లికార్జున పాల్గొన్నారు.

కోటప్పకొండకు గిరి ప్రదక్షణ నగరవనం మంజూరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

'నగర్ వన్ యోజన' పథకం ద్వారా కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోటప్పకొండ గిరి ప్రదక్షణ నగర వనంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామ చంద్రరావు తెలిపారు. ఈ మేరకు గురువారం కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గాన్ని సిబ్బందితో కలసి ఆయన సందర్శించారు. కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ ఇటీవల 'నగర్ వన్ యోజన' కింద కోటప్పకొండ గిరిప్రదక్షిణ నగరవనం మంజూరు చేసిందని తెలిపారు. ఈ పథకం కింద కోటప్పకొండ గిరిప్రదక్షిణ నగరవనంకు రూ.2 కోట్లు విడుదల చేయనున్నారన్నారు. మొదటి విడతగా అటవీశాఖకు రూ.1.04 కోట్లు విడుదల చేశారని, ఈ పథకంలో భాగంగా తోటల పెంపకం, నేల, తేమ సంరక్షణ పనులు, ఫెన్సింగ్, నిర్వహణకు వినియోగిస్తామని వివరించారు. పంచతత్వ నడక, ప్రకృతి నడక, వినాయక వనం నడక, మారేడువనం నడక, రుద్రాక్ష వనం నడక, ఉసిరి వనం నడక, చందన వనం నడక, ఔషధ మొక్కల నడక తదితర వనాలతో కోటప్పకొండ గిరిప్రదక్షిణ నడక 4.1 కిలోమీటర్ల నడకను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. వాకింగ్ ట్రాక్ ప్రక్కన సమాచార బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకుడు గుంతలు తవ్వి లోటస్ పాండ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. మార్గంలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు, విశ్రాంతి తీసుకునేందుకు బల్లలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుతో పాటు గిరిప్రదక్షిణ నగరవనం ప్రాంత రక్షణ కోసం ఎంట్రీ అండ్ ఎగ్జిట్ ఆర్చ్‌లు, చైన్ లింక్ ఫెన్సింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై పోస్టర్ ఆవిష్కరణ

అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు సూచించారు. ఈ మేరకు కోటప్పకొండ వద్ద కార్యాలయంలో అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాలను తరచూ తనిఖీ చేస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అటవీ ప్రాంతంలో చేయాల్సిన, చేయకూడని పనులు సూచించే అంశాలను పేర్కొంటూ ప్రచురించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అటవీ క్షేత్ర అధికారి సయ్యిద్ హుస్సేన్, నరసరావుపేట అగ్నిమాపక కేంద్రంఫైర్ ఆఫీసర్ ఎం.వి సుబ్బారావు పాల్గొన్నారు.

బాలిక పట్ల అమానుషంపై నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్లలో తన నివాసంలో పనిచేస్తున్న 11 ఏళ్ల అనాథ ముస్లిమ్ బాలికను మరుగుదొడ్డిలో మూడ్రోజులపాటు నిర్బంధించడంతోపాటు శరీరం పుండయ్యేలా గాయపరిచిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఐఎం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ వద్ద గురువారం నిరసన చేపట్టారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరారు. న్యాయవాది పట్టాను రద్దు చేయాలన్నారు. ఈ ఘటనపై మహిళా కమిషన్ ఛైర్మన్ ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగితే బుల్లెట్ కంటే ముందు ఉంటారు మా అన్న జగన్.. అని చెప్పిన మంత్రి రోజాకు ఈ అనాథ బాలిక ఘటన కనపడ లేదా అని నిలదీశారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు దరియావలి, మౌలాలి, కరీముల్లా, కరీం, సుభాని, ఖాసీం పాల్గొన్నారు.

27,28 తేదీల్లో విజయవాడలో కార్మిక,కర్షక మహాధర్నా

జయప్రదం చేయాలని నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి తెనాలి

విజయవాడలో చేపట్టిన మహా ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 36 గంటల మహాధర్నాను ఉద్దేశించి స్థానిక చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్. హుస్సేన్ వలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాబు ప్రసాద్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఆర్డినెన్సు ద్వారా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని రైతులు పోరాడి విజయం సాధించారన్నారు. అయితే రైతుల డిమాండ్లను మాత్రము ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయంలో ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులతో రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలంటే స్వామి నాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరుకులను అందించాలని కోరుతూ జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పి. జోనేష్, జి.వెంకటసుబ్బయ్య, సిహెచ్. శేషగిరి రావు, ఆర్.శివకృష్ణ, కె. తార కేస్వర్, వై అశోక్ కుమార్, పి నాగరాజు, ఎం. సాంబశివరావు, పి.సాయి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

తెనాలిలో రౌండ్‌టేబుల్ సమావేశం

మంగళగిరిలో..

తాడేపల్లిలో..

తుళ్లూరులో

ప్రజాశక్తి-మంగళగిరి : విజయవాడలో జరిగే మహా ధర్నాకు కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంగళగిరి సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో సిఐటియు నాయకులు జె వి రాఘవులు అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కుల కోసం కార్మిక వర్గం సంఘటితమై ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో సిఐటియు నాయకులు కే ఏడుకొండలు, టి శ్రీరాములు, పి పూర్ణ, మంగయ్య, రామారావు పాల్గొన్నారు.

కొలనుకొండలో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :కర్షక, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 27, 28 తేదీలలో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండ లో రైతు సంఘం నాయకులతో కలిసి, మహాధర్నా కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని, దానిలో భాగంగానే బిజెపి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మహా ఉద్యమం చేశారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకోవడంతో పారిశ్రామిక రంగం కుదేలైంది అన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ప్రక్రియను దేశవ్యాప్తంగా రైతులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26,000గా నిర్ణయించి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులు చేసి, కనీస వేతనం రూ. 600 నిర్ణయించి, ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27వ తేదీన విజయవాడలో జరుగు కర్షక, కార్మిక మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రైతు సంఘం నాయకులు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, కాట్రగడ్డ శివన్నారాయణ, కొడవటి రమేష్, దాసరి సురేష్, సాంబయ్య కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ డిసెంబర్ 8వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లున్నట్లు చెప్పారు. గురువారం ఆశ కార్యకర్తల విస్తృత సమావేశంలో ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఆశ కార్యకర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వాలు వారికి కనీస వేతనాలు ఇవ్వడంలేదని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే కార్మిక, రైతు సంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ధరలు పెంచి కార్మిక చట్టాలను నీరుగార్చి రైతాంగ హామీలను విస్మరించిన మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవి, సరళ, సుజాత, కుమారి, వరలక్ష్మి, కిరణ్మయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : విజయవాడలో జరిగే మహాధర్నా లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు కోరారు. గురువారం అసెంబ్లీ, సచివాలయ పారిశుధ్య కార్మికుల విస్తృతస్థాయి సమావేశం మల్కాపురంలో జరిగింది. సమావేశంలో భాగ్యరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పిస్తానని అప్పటి ప్రతిపక్ష నేత,ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 27, 28వ తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని గుంటూరు నగర ముఠావర్కర్స్ యూనియన్ ప్రధాన కె.కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక అమరావతి రోడ్డులోని లాడ్జి సెంటర్ వద్ద టైల్స్ ముఠా కార్మికులు బొంతపాడు రోడ్డులోని యునైటెడ్ ఫాస్ఫరస్ లిమిటెడ్ ముఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఢిల్లీ రైతు పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయనే లేదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెచ్చారని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఆది నికల్సన్, ముఠామేస్త్రి జోజి, బుడ్డి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

విజయాడలో 27, 28 తేదీలలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు జి.పవన్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర రాజధాని కేంద్రాలలో కార్మిక రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని, దీనిలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యుత్తు సవరణ చట్టం తెచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో పెద్ద ఎత్తున మార్పులు వచ్చాయని, విద్యుత్ రంగాన్ని అదానీ, అంబానీలు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని దానిలో భాగంగానే స్మార్ట్ మీటర్లు ఇతర అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ముఠా కార్మికులు

మాట్లాడుతున్న నాగరాజు

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో రక్తదానం

ప్రజాశక్తి-తెనాలి

ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, ఇండియన్ ఫార్మాస్యూటికల్ స్టూడెంట్ ఫోరమ్ పిలుపులో భాగంగా ఇండియన్ ఐపిఏ ఏఎస్ఎన్ చాప్టర్ ఆధ్వర్యములో స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో 62 వ జాతీయ ఫార్మా వారోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల నవంబర్ 19 నుంచి ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా గురువారం ఏ ఎస్ ఎన్ ఫార్మసీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వారి అద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. శిబిరంలో 48 విద్యార్థిని విద్యార్థులు రక్త దానం చేసారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అనేక విపత్కర పరిస్థితులలో రోగులకు ప్రాణం పోసేది రక్తమేనన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, యూత్ రెడ్ క్రాస్ నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ కార్యదర్శి ముమ్మనేని భానుమతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ వై ఫణి కృష్ణ, సునీల్ కుమార్, షాలేం రాజు, వెంకట్ ప్రసాద్, సుష్మ, గీత ,కీర్తి, హిమజ ,సుప్రియ, రోహిత్, దిలీప్, బి ఫార్మసీ , ఫార్మా డి విద్యార్థులు , అధ్యాపకులు పాల్గొన్నారు.

రబీలో వరి సాగుకు నీరివ్వలేం

ప్రజాశక్తి - తుళ్లూరు

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి శ్రీ రంజని

నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రబీలో జొన్న, వరి, మొక్కజొన్నకు బదులు అపరాలైన మినుము, పెసర, శనగ, కంది పంటలను సాగు చేయాలని వ్యవసాయాధికారి కె శ్రీ రంజని రైతులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పెద పరిమి, వడ్డమాను, మందడం, హరిశంద్రపురం, లింగాయపాలెంలో ప్రత్యేక వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. రబీ సీజన్ లో సాగర్ నుంచి నీటి విడుదల ఉండదని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని నినాదాలు ఇస్తున్న రైతులు

4వ రోజుకు గుంటూరు ఛానల్ పోరాట నిరసన దీక్ష

ప్రజాశక్తి-పెదనందిపాడు

గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం, నిధులు సాధన కోసం, పెదనందిపాడులో నిరసనదీక్ష గురువారం 4వ రోజుకు చేరింది. రోజంతా వర్షం అయినా లెక్కచేయకుండా రైతులు నిరసన దీక్షను విజయవంతం చేశారని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ అభినందించారు. ప్రభుత్వం గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ నిరసన దీక్షను ఉద్దేశించి నల్లమడ రైతు సంఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి మాట్లాడారు. నిరసనదీక్షలో రైతులు శంగవరపు సుబ్బారావు, శంగవరపు శ్రీనివాసరావు, శంగవరపు వెంకటేశ్వర్లు, శిరిగిరి సురేష్ బాబు, శంగవరపు రాంబాబు, బండి బాబురావు, నాయుడు సుబ్బారావు, మువ్వా పెద్దన్న, ఆచంట వెంకట సుబ్బారావు, పోపూరి నాగేశ్వరావు, ముళ్ళపూడి నాగేశ్వరావు, కొల్లా రామన్, కొల్లా వెంకయ్య చౌదరి, కొల్లా ప్రసాద్ మరియు మహిళా రైతులైన ఈదర భ్రమరాంభ, దివ్వి ప్రమీల, తుమ్మల శివకుమారి, బోడవుల కష్ణకుమారి, బోడవుల చాయమ్మ, కొల్లా నిర్మల, కారుమంచి ధనవేణి, పచ్చల సాంబ్రాజ్యం, లావు చౌడేశ్వరి, తదితరులు నిరసన దీక్షలో పాల్గొన్నారు.

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు

● అమరావతిలో జిడిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభించిన మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి

సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసి కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన అమరావతిలో జిడిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో సహకార బ్యాంకులు రైతులకు నామమాత్రంగా ఉపయోగపడేవన్నారు. కానీ జగనన్న పాలనలో రైతు బిడ్డల విదేశీ విద్యకు సైతం సహకారం అందిస్తుందన్నారు. షెడ్యూల్ బ్యాంకు హోదాలో ఉన్న సహకార బ్యాంకు,కార్పొరేట్ బ్యాంకు లకు దీటుగా సేవలందిస్తోందన్నారు. నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఇంటింటికీ సహకారం అన్న కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికీ సహకార బ్యాంకు అందిస్తున్న సేవలను వివరిస్తామన్నారు. సిఎం వైఎస్ జగన్ తీసుకున్న అసాధారణ నిర్ణయాల వల్ల పొలిటికల్ రీహాబిలిటేషన్ సెంటర్ లా మారిన సహకార వ్యవస్థకు ప్రొఫెషనలిజం జోడించి నిపుణుల సహకారంతో నాణ్యమైన సేవలు అందించే స్థాయికి ఎదిగాయన్నారు. గుంటూరు జిల్లా సహకార బ్యాంకు తంలో రూ. 2,540 కోట్లు లావాదేవీలు జరిపితే. ఇప్పుడు రూ.6.077 కోట్ల లావాదేవీలు జరిపే స్థాయికి ఎదిగిందన్నారు. అమరావతి బ్రాంచ్ రూ.72 కోట్లు లావాదేవీలు జరిపే స్థాయి నుంచి రూ.253 కోట్లు లావాదేవీలు జరిపే స్థాయికి ఎదిగిందన్నారు. చంద్రబాబు పాలనలో సహకార వ్యవస్థ పూర్తిగా పతనమైందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన, పాలకమండలి నిబద్ధతతోనే ఈ స్థాయి ఎదుగుదల సాధ్యమైందని చెప్పారు. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఇతర సహకార వ్యవస్థల్లో అమలు చేసేలా చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి రామాంజ నేయులు, రాష్ట్ర సహకార శాఖ సలహాదారు బత్తుల.బ్రహ్మానందరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ నిమ్మ విజయ సాగర్ బాబు,నంబూరు బాబురావు, అమరావతి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,కోట హరిబాబు పాల్గొన్నారు.

జిడిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ,ఎంపి, ఎమ్మెల్యే తదితరులు

కుల గణనకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - మాచర్ల

కుల గణనపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం..

ఈ నెల 27 నుండి మాచర్ల టౌన్ పరిధిలో కుల గణన జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చినఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబులు వివరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కుల గణనపై సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ ఇవి రమణబాబు మాట్లాడుతూ 119 మంది సచివాలయ కార్యదర్శులు, 313 మంది వాలంటీర్లు, నలుగురు మున్సిపల్ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో మొబైల్ యాప్ సహకారంతో కుల గణనన ఈ నెల 27వ తేది నుండి పట్టణంలోని 313 క్లస్టర్లు పరిధిలో జరుగుతుందన్నారు. ప్రజలు మీ ఇళ్ళ వద్దకు వచ్చే సిబ్బందికి కుల గణనపై సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇంటి యజమానులు ఇచ్చే సమాచారాన్ని స్క్రీన్ షాట్ తీయటానికి, డేటా కాపీ చేయడానికి వీలు ఉండదన్నారు. పూర్తి భద్రతతో ప్రజల వ్యక్తిగత సమాచారం అత్యంత గోప్యతతో ఉంటుం దన్నారు. కుటుంబ సభ్యులలో ఒకరు వేలి ముద్ర వేయాల్సి ఉన్నందున సమాచార సేకరణలో ఎలాంటి అవకతవకలు జరగవని వివరించారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించి కుల గణన కార్యక్రమం విజయవంతం చేయాలని కమీషనర్ ఇవి రమణబాబు కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో..

26న యుటిఎఫ్ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిరక్షణకు, సమస్యలు పరిష్కారానికి, అందరికీ విద్య అందించడం కోసం యుటిఎఫ్ ఉద్యమం చేస్తోందని పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షు,కార్యదర్శి కె.శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి తిరుపతి స్వామి అన్నారు. రెండవ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 26వ తేదీన గురజాలలో జరగ నున్నట్లు చెప్పారు. స్థానిక పండరీ పురంలోని ఏలూరు సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నాడు జిల్లా కౌన్సిల్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. శ్రీనివాసలురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మోస పూరితంగా సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే మోసపూరిత పెన్షన్ స్కీము తీసుకువచ్చిందని, పాత పెన్షన్ సాధించే వరకు యుటిఎఫ్ ఉద్యమిస్తుందని అన్నారు. గురజాలలో 26వ తేదీన జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్య క్రమంలో చిలకలూరిపేట పట్టణ బాధ్యులు ఎ.చెన్నకేశవ, ఎ.అరుణ, వై.చిట్టిబాబు, చిలక లూరిపేట మండల బాధ్యులు కంద స్నేహలత ఎస్.కె. మహమ్మద్ యాసీన్, వి.నాగమల్లేశ్వరరావు, ఇం టూరి సునీత, నాదెండ్ల మండల బాధ్యులు బి.పాపయ్య రాము, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మాచర్ల

ఈ నెల 26న గురజాలలో జరిగే యుటిఎఫ్ పల్నాడు జిల్లా మహసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మాచర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరాజు, కె కేశవరెడ్డిలు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక జడ్‌పి బాలికల హైస్కూల్ ఆవరణలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. పోస్టర్ల ఆవిష్కరణలో నాయకులు నాసర్‌రెడ్డి, ఆయేషాసుల్తానా, పట్టాభి రామారావు, నాగరాజు, సంపూర్ణబాయ్, వల్లి, మాధవి, నాగార్జునరాజు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో..

ఘనంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-అమరావతి

మండలపరిది దిడుగు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి నూతన శిలా విగ్రహ, జీవ ధ్వజస్తంభ, గణపతి, నాగపడిగెలు,శిఖర కలశ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో మంగళ వాయిద్యాలు, వేద పండితుల వేద మంత్రోత్సరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పూజా కార్యక్రమాలలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

టిడిపి నేత జూలకంటి నూతన గృహ ప్రవేశం

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో జూలకంటి బ్రహ్మారెడ్డి తన పూర్వీకుల స్థలంలో నూతనంగా గృహన్ని నిర్మించుకున్నారు. గురువారం ఉదయం గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ళ నరేంద్ర, జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, ఎరిక్‌సన్‌బాబు, కోడెల శివరామ్, పలువురు స్థానిక నాయకులు హాజరయ్యారు.

పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పలు మద్యం కేసులలో సీజ్ చేసిన 5 ద్విచక్ర వాహనాలను రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శనివారం వేలం పాట నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వులు ప్రకారం బహిరంగ వేలం వేస్తున్నట్లు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వేలం పాటలో పాల్గొన దలచిన వారు ముందుగా రూ.2 వేలు చెల్లించాలన్నారు. వేలంలో పాల్గొన్న పాటదారులకు వేలంపాట తర్వాత డిపాజిట్ నగదు తిరిగి ఇస్తామని పేర్కొన్నారు. వేలంలో గెలుపొందిన వాహనదారుడు మోటార్ వాహనాల చట్టం కింద వాహనం రిజిస్ట్రేషన్ కు అయ్యే ఖర్చులు అన్నీ భరించాలని, నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

తాళ్లపల్లిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని తాళ్లపల్లిలో 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మల్లుస్వామి ,సర్పంచ్ యాంద్రాగాలయ్య ,వైస్ సర్పంచ్ జూకురి వెంకట్రామయ్య , బైరావునిపాడు సర్పంచ్ పండరాబోయిన చిన్న మల్లయ్య ,ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ ఛైర్మన్ బూడిద సైదులు పాల్గొన్నారు.

అడవిలో అగ్నిప్రమాదాల నివారణపై చర్చ

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు ఫారెస్ట్ డివిజన్, వినుకొండ రేంజ్ పరిధిలోని కోటప్పకొండలో అటవీశాఖ,అగ్నిమాపక శాఖ వారి అధ్వర్యంలో ఫారెస్ట్‌లో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అటవీ శాఖ సిబ్బందికి అగ్నిమాపక శాఖ సిబ్బంది వివరించింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి, ఎన్.రామచంద్రరావు,అటవీ క్షేత్రఅధికారి, సయ్యిద్ హుస్సేన్ ,వినుకొండ రేంజ్ ,పల్నాడు డివిజన్ అటవీ శాఖ సిబ్బంది,అగ్నిమాపక శాఖ నుండి ఎమ్ వి సుబ్బారావు , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు. ఫారెస్ట్‌లో చేయాల్సిన, చేయకూడని పనుల గురించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జున సాగర్ నూతన వంతెన వద్ద ఏపీ సెబ్ చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ ఐ పేరేచర్ల సుబ్బారావు (45) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ ఐ పేరేచర్ల సుబ్బారావు గత రెండున్నరేళ్లు గా నాగార్జున సాగర్ సెబ్ చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్నారు.అయితే గురువారం చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో సుబ్బారావును తోటి ఉద్యోగులు ఆసుపత్రికి తర లించారు. అప్పటికే ఆయన మృతి చెందారు. ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ వై.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ రవి బాబు,హెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు.

'పరివర్తన'లో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పరివర్తనలో పండ్లు, ఫలహారాలు గురువారం పంపిణీ చేశారు.పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ పంపిణీ చేపట్టారు.పెదకూరపాడులో పలుచోట్ల ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి. రాంగోపాలరావు, బి.ఆంజనేయులు, జి.బాబురావు, షేక్ ముంతాజ్, సత్యం,,సాగర్, పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ నియమిత వేళల్లో తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - మంగళగిరి

నగరంలో ప్రతి ఇంటికీ నియమిత వేళల్లో తాగు నీరు సరఫరా జరిగేలా చూడాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అధికారులకు సూచించారు. గురువారం నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్యునిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న నగర జనాభా దృష్ట్యా రానున్న వేసవిలో మంచినీటి సరఫరా కోస ఇప్పటి నుంచే పటిష్ట సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయా లని అన్నారు. ఇప్పటికే నగరంలో పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. నీటి సరఫరా టైమింగ్ షెడ్యూల్ ను ఖచ్చితంగా అమలు చేస్తూ అన్ని వార్డులకు సరఫరా జరిగేలా సంబంధిత నగరపాలక సంస్థ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, తక్కువ నీటి ప్రెషర్ ఉన్న ప్రాంతాల్లో అంతర్గత కనెక్షన్లు, లీకేజి లోపా లను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పన్నుల వసూళ్లను వేగ వంతం చేయాలని, తద్వారా నగరపాలక సంస్థ లో మరిన్ని అబివృద్ధి నిర్మాణ పనులు చేపట్టవచ్చని అన్నారు. ఇప్పటికే నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్, డిఇ కృష్ణారెడ్డిలతో పాటు ఎమ్యునిటీ సెక్ర టరీలు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, పక్కన ఎమ్మెల్సి మురుగుడు హనుమంతరావు

తారు రోడ్డును పరిశీలించిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో ఇటీవల నిర్మించిన తారు రోడ్డు, అభివద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లి మండల ప్రాంతమైన ఇప్పటం లో రైతులు, వ్యవసాయ కూలీలు అధికంగా నివ సిస్తారని అన్నారు. వ్యవసాయ ఆధారిత మైన గ్రామంలో చక్కటి రోడ్డు నిర్మించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలతో , సెంట్రల్ లైటింగ్ డివైడర్ తో కూడిన తారు రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో మొదట్లో జరిగిన కొన్ని ఘట నలు బాధాకరమని, తిరిగి గ్రామ స్తులందరూ అభివృద్ధిని స్వాగతించటం హర్షించదగ్గ విషయమన్నారు. కార్య క్రమంలో వైసిపి తాడేపల్లి మండల అధ్యక్షులు ఎం. వివేకానంద రెడ్డి, వడ్డేశ్వరం గ్రామ సచివాలయ కార్యదర్శి ఎం ఎల్ వి ప్రసాద్, లచ్చి తులసీదాస్ పాల్గొన్నారు.

ఇప్పటంలో తారు రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు తదితరులు

గుండె ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసు కోవాల్సిన అవసరం ఉందని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి అన్నారు. గురువారం కేఎల్ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైతే ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించారు. గుండె పోటు వచ్చిన సమయంలో రోగికి (సిపిఆర్) చేయు విధానంపై మణిపాల్ ఆసుపత్రి వైద్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్. సుప్రియ తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ అత్యవసర విభాగ వైద్యులు డాక్టర్ బి.శ్రీనివాసన్ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు, కొవ్వు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం, శారీరక శ్రమ లేక పోవడం వంటి పలు కారణాల వలన ఊబకాయంతో పలువురు అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారని తెలిపారు. సిపిఆర్ విధానం గురించి దేశంలోని జనాభాలో కనీసం రెండు శాతం మందికి కూడా అవగాహన లేదని అన్నారు. అనంతరం సిపిఆర్ చేయు విధానంపై విద్యార్థులచే ప్రయోగాత్మకంగా వివరించారు.

మాట్లాడుతున్న గాయం శ్రీనివాస్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు

వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరి గ్రామంలో గురువారం రైతు భరోసా కేంద్రం వద్ద, వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు గాయం శ్రీనివాసరెడ్డి, తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి ఏ శ్రీనివాసులు, ముఖ్య అతిదులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రవి సీజన్ లో కాలువల ద్వారా పంటలకు నీరు విడుదల కానందున ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, సెనగ వంటి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు ఆయన సూచన చేశారు. అదేవిధంగా బోరుబావి కింద సాగు చేసే రైతులు జొన్న పంట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే అధికారిని, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కార్పొరేషన్ కమిషనర్

ప్రజాశక్తి-మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా నూతనంగా విధుల్లో చేరిన మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ను గురువారం ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలు చర్చించి పరిష్కరించాలని కోరినారు.వారు స్పందించి తప్పనిసరిగా పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలోజిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగర శాఖ ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళి, తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాధవరావు , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కమిషనర్ కు అభినందనలు చెబుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

నెలాఖరులోగా డ్రైయిన్లలో కెమికల్ స్ప్రేయింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు డ్రైనేజీ డివిజన్ పరిధిలో డ్రైన్లలో ప్రారంభించిన కెమికల్ స్ప్రేయింగ్ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను పొన్నూరు డ్రైనేజీ డివిజన్ డిఈఈ ఐ.ధనలక్ష్మి కోరారు. ఈ పనులను పూర్తి చేసేందుకు ఆపరేషన్ అండ్ మెయిం టినెన్స్(ఓ అండ్ ఎం) నిధులు రూ.68 లక్షలు మం జూరైనట్లు చెప్పారు. మేజర్ డ్రెయిన్ మేరకు పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఈస్ట్ తుంగభద్ర, తుంగ భద్ర, తెనాలి డ్రెయిన్లలో పనులు చివరి దశకు వచ్చినట్లు చెప్పారు. మీడియం మురుగు కాల్వలైన యాజలి మురుగు కాలువ 85 శాతం, కొండేరు 55 శాతం, పెద్దపల్లి 1,2 మురుగు కాలువలు 80 శాతం మేర కెమికల్స్ స్ప్రేయింగ్ పనులు పూర్తయ్యాయని, రబీ సీజన్ తర్వాత మురుగు కాలువల్లో పూడికతీత పనులు, కట్టలు పటిష్టం చేసే పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని అన్నారు. నిధులు మం జూరై టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

కులగణనతో సామాజిక న్యాయం

ప్రజాశక్తి - చేబ్రోలు

రాష్ట్ర కుల గణన సర్వే-2023 సమగ్ర నిర్వహణ నిమిత్తం సలహాలు, సూచనల కోసం స్థానిక ప్రజా ప్రతి నిధులు, కుల నాయకులు, గ్రామస్థాయి అధికారులతో సమా వేశం ఏర్పాటు చేసి అవ గాహన కల్పించడం జరిగిందని తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు అన్నారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ 1932 కులాల ఆధారంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ సర్వే వివరాల సేకరణ అనంతరం సచివాలయ ఉద్యోగి సర్వే వివరాలు ఇచ్చిన వ్యక్తి అథెం టికేషన్ తో మాత్రమే కన్ఫామ్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే నిర్వహణ సమయంలో వ్యక్తి ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసే క్రమంలో ఎవిడెన్స్ లాంటివి అడగాల్సిన అవసరం లేదని చెప్పారు. అపోహ లకు అవకాశం లేకుండా సర్వే నిర్వ హించాలని తెలిపారు . తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రజల అవ సరాల నిమిత్తం ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు ఈ సర్వే ఆధారంగా ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. కుల గణన సర్వేలో వాలంటీర్లు పాల్గొంటారని, అయితే ఎలాంటి పరిస్థితులలో వాలంటీర్లతో సర్వే చేసే సందర్భంలో ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు గురించిన వివరాల సేకరణ చేయ కూడదని ఆదేశించారు. బి ఎల్ఓ ఓటర్ల సర్వే, కులగణన సర్వేలు వేర్వేరు సమయాలలో నిర్వహించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఈ నియమ నిబంధనలను కచ్చి తంగా పాటించాలని తెలిపారు. కులంతోపాటు వెనుక బాటుతనాన్ని కూడా గుర్తించటం సర్వేలో ప్రక్రియలో భాగమని అన్నారు. డేటా ప్రత్యక్షంగా పరిశీలించి మాత్రమే వివరాలు నమోదు చేయటం జరుగుతుందని అన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల వివరాల కోసం ఓటిపి విధానం ద్వారా వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కారుమూరి రాజేంద్ర మాట్లా డుతూ కుల గణన సామజిక బాధ్యతగా భావించి అన్ని కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,యువత పెద్ద ఎత్తున పాల్గొని నూరుశాతం విజయవంతం చేయాలి అన్నారు.

'ఆధార్' ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - మంగళగిరి

నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఆధార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి నెలా ప్రభుత్వం అందజేసే సామాజిక పింఛన్లు వేలిముద్రలు సరిగా పడని కారణంగా కొందరు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్ కాక వేలిముద్రలు పడని వారి సౌకర్యార్థం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆధార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంగళగిరి -తాడేపల్లి కార్పో రేషన్ పరిధిలో 73 మంది పెన్షన్ దారులకు సంబంధించి ఆధార్ అప్‌డేట్ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

వాహనచోదకుల ప్రాణాలు పోతున్న స్పందించని ప్రభుత్వం

ప్రజాశక్తి-దుగ్గిరాల

అధ్వానంగా ఉన్న రోడ్లపై తరచు ప్రమాదాలకు గురై వాహనచోదకులు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు విమర్శించారు. టిడిపి ఆధ్వర్యంలో దుగ్గిరాలలోని రహదారులతో పాటు తెనాలి-విజయవాడ రహదారిపై గురువారం నిరసన ప్రదర్శన చేశారు. తెనాలి-విజయవాడ రోడ్డుపై అక్కడక్కడ ఇటీవల కాలంలో మరమ్మతులు చేపట్టినప్పటికీ నాణ్యత లోపించినదని, కంకర చిప్స్ వేసిన కొద్ది గంటలకే గుంతలు యధాస్థితికి చేరాయని విమర్శించారు. అసమర్థ ప్రభుత్వం వలన ప్రజలకు కన్నీళ్లు తప్ప ఏమీ ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె. శ్రీ అనిత టిఎన్టియు అధ్యక్షులు వల్లూరు నరసింహారావు, డి.చంటి ,శివశంకర్, పి.వరదరాజులు ఎన్.రవి ఎన్.చిరంజీవి, టైలర్ బాషా, ఎస్కే కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

'ముస్లింలపై దాడులు అధికమయ్యాయి'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ముస్లింలపై దాడులు అధికమయ్యాయని, సామాజిక సాధికారిక బస్సు యాత్ర పేరుతో ముస్లిం సమాజాన్ని నయవంచనకు గురి చేస్తున్నారని పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ మండిపడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఓ ముస్లిం బాలికపై అసి స్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన దాడిని ఆయన ఖండిం చారు. పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. బాలికపై లైంగిక దాడి జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసు నమోదు చేయాలని, బాధితురాలికి తక్షణమే మెరుగైన వైద్యం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బెంగళూరులో బాలికకు చికిత్స అందించాలని విశాఖపట్నం తరలిం చడం సమంజసం కాదని అన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ నేడు గుంటూరు రూరల్ మండలం, లాల్‌పురం గ్రామం వద్ద ఏఎస్ఆర్ కన్వేక్షన్‌లో నిర్వహించ నున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలో పాల్గొంటున్నందున కార్యక్రమ ఏర్పాట్లను గురు వారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, ఆర్డిఓ పి.శ్రీఖర్, తహశీల్దార్ సాంబశివరావుతో కలసి పరిశీలించారు.

ఏఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన అధ్యాపకుడు కె.మరియ దాసుకు విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. మరియదాసు 'భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లాలోని భూగర్భ జలాల అంచనా, ప్రభావాలు, తాగునీరు, నీటిపారుదల నాణ్యత' అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.శివరావు గైడ్‌గా వ్యవహరించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన కర్రి మరియదాసును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

మరియదాసును అభినందిస్తున్న లావు రత్తయ్య

రోలర్ స్కేటింగ్‌లో నెక్స్‌జెన్ అకాడమీకి పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖ పట్టణంలో ఈనెల 14-18 వరకూ జరిగిన రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నెక్స్‌జెన్ రోలర్ స్కేటింగ్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారని కోచ్ అరుణ్‌బాబు తెలిపారు. అకాడమీ నుండి 14 మంది పాల్గొంటే 8 మంది 14 పతకాలు సాధించారని తెలిపారు. అకాడమీ విద్యార్తులు వి.మోక్షిత్‌రాయ్, పి.నితీష్, వై.రామ్ కౌశిక్ రాయల్, సి.మోనిష్ కృష్ణ, టి.ఉద్దీప్ త్రివేది, బి.మనోహర్, టి.లక్ష్మీ ఆశ్రిత, ఎస్.హేమణ్య పతకాలు సాధించారన్నారు. సందర్భంగా నెక్స్‌జెన్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.హరిబాబు కోచ్, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

మాట్లాడుతున్న దినేష్‌రెడ్డి

ఆర్‌విఆర్‌లో ఐఈఈఈ అస్త్ర-2023 ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ వ్యాప్తంగా జరిగే నూతన ఆవిష్కరణల అవగాహనలకు ఐ.ఈ.ఈ.ఈ మంచి వేదిక అని సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ సిహెచ్ దినేష్‌రెడ్డి అన్నారు. ఐఈఈఈలో ఆర్‌విఆర్ విద్యార్థులు అగ్ర స్థానంలో నిలవటం అభినీయమని పేర్కొన్నారు. ఆర్‌విఆర్‌లో రెండ్రోజులపాటు జరగనున్న అస్త్ర-2023 కార్యక్రమంలో ఆయన ముఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లోని నైపుణ్యాలు వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు విద్యార్థులకు వివిధ రకాల ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు, క్విజ్, టెక్నికల్ ఐడియాస్, సెమినార్ టాపిక్ ఎక్సపోజర్, వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో దినేష్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో రాబోయే సాంకేతిక పరిజ్ఞానాన్ని దష్టిలో పెట్టుకొని అధ్యాపక బందం, విద్యార్థులకు నూతన ఆలోచనలతో విజయావకాశాల దిశగా పరిశోధనలవైపు తర్ఫీదుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఐ.ఈ.ఈ.ఈ చాప్టర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ, కంప్యూటర్ సొసైటీ చాప్టర్‌లను ఆయన ప్రారంభించారు. కళాశాల ఐ.ఈ.ఈ.ఈ చాప్టర్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు మెచ్చి, మరింత ప్రోత్సాహానికి ఐ.ఈ.ఈ.ఈ యూఎస్ఏ చాప్టర్ వారు 450 డాలర్లను, ఐ.ఈ.ఈ.ఈ ఫోటో కాంపిటేషన్‌లో కళాశాల చాప్టర్‌కు 2వ స్థానం లభించినందుకు 250 డాలర్లు నిధులను విడుదల చేయడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ పేర్కొన్నారు. కార్యక్రమలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, ఈ.ఈ.ఈ. విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో 348 జంటలకు పెళ్లికానుక

ప్రజాశక్తి-గుంటూరు

పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకుడదనే మహోన్నత లక్ష్యంతో సిఎం గజన్మోహన్‌రెడ్డి కళ్యాణమస్తు, షాదీతోఫా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి కళ్యాణమస్తు, షాదీతోఫా పథకం నాల్గవ విడత నిధులు వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, మహహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొని జిల్లాలోని లబ్దిదారులకు మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం నాల్గవ విడతలో అర్హత పొందిన 348 కొత్త జంటలకు రూ.3.10 కోట్లు ఆర్థిక సహాయం వధువుల తల్లుల ఖాతాలకు జమచేసినట్లు చెప్పారు. ఈ పథకం ప్రారంభించిన అక్టోబరు 2022 నుంచి గత మూడు విడతల్లో జిల్లాలో 949 కొత్త జంటలకు రూ.8.55 కోట్లు ఆర్థిక సహాయం అందించటం చెప్పారు. ఈ పథకం రిజిస్టర్ చేసుకున్న భవన కార్మికుల కుటుంబాలకు విస్తరించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర పూసల బలిజ కార్పొరేషన్ చైర్మన్ కోలా భవానీ మణికంఠ , జిఎంసి డిప్యూటీ సజీలా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ డైరక్టర్ గనిక ఝాన్సీ , ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరక్టర్ పిల్లి మేరి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరక్టర్ అబుదబీ బేగం, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్, తదితరులు

గుంటూరులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు

గాంధీ పార్క్ వెనుక స్థలాన్ని పరిశీలించిన మేయర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్నట్లు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. జిఎంసి ఆధ్వర్యంలో గాంధీ పార్కు వెనుకవైపు (రాజాగారి తోట) ఈట్ స్ట్రీట్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జిఎంసి, పోలీసు అధికారులతో కలిసి ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నగరానికి హాస్పిటల్, వ్యాపార, విద్యా సంబంద పనులపై నిత్యం వేలాది మంది సుదూర ప్రాంతాల నుండి వస్తారని, వారికి రాత్రి 10 తర్వాత సరైన భోజన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గతంలో కరోనాకి ముందు హిందూ కాలేజి సెంటర్‌లో ఫుడ్‌కోర్టు ఉండేదని, కరోనా నిబంధనల ప్రకారం సదరు ఫుడ్ కోర్టులను ఆపివేయుట జరిగిందని, తదనంతరం ట్రాఫిక్ నియంత్రణ సమస్యల వలన సదరు ప్రాంతంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ ట్రాఫిక్‌నకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడ, తిరుపతి, వైజాగ్ నగరాల్లో ఇప్పటికె ఈట్‌స్ట్రీట్లు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి అదే తరహాలో గుంటూరులోనూ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పార్క్ వెనుక రోడ్ 250 మీటర్లు ఉందని, రాత్రి 10 గంటల నుండి ఈట్‌స్ట్రీట్ మొదలవుతుందని, ఉదయానికి సదరు ప్రాంతం శుభ్రం చేయడం జరుగుతుందని, చుట్టుపక్కల నివాసాల వారికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఈట్‌స్ట్రీట్‌ను కుటుంబంతో వచ్చేలా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈట్ స్ట్రీట్ వలన రాత్రి సమయాల్లో పని చేసే మార్కెట్, ముఠా కార్మికులకు ఆహారం అందుబాటులో ఉండడంతో పాటు, చిరు వ్యాపారులకు ఆదాయవనరుగా కూడా దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.నూరిఫాతిమా, కార్పొరేటర్ యాట్ల రవి, జిఎంసి యస్ఈ భాస్కర్‌రావు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈట్‌స్ట్రీట్ ప్రతిపాదిత రోడ్డును పరిశీలిస్తున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు

చిరస్మరణీయులు పట్టాభి సీతారామయ్య

యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎమ్.రవీంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్రానికి పూర్వమే1923లో నే తెలుగు వారి కోసం ఒక వాణిజ్య బ్యాంకు ఉండాలని భావించి ఆంధ్ర బ్యాంక్ ను స్థాపించి తెలుగువారి దక్షతను, కీర్తిని, దశ దిశల వ్యాప్తి చేసి తెలుగువారి హదయాలలో చిరస్మరణీయులయ్యారని యూనియన్ బ్యాంక్ విజయవాడ జోనల్ మేనేజర్ ఎం రవీంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్ర బ్యాంక్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రాబా బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో పట్టాభి సీతారామయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ రవీంద్రబాబు మాట్లాడుతూ కేవలం 1000 రూపాయలతో ప్రారంభించిన ఆంధ్రాబ్యాంక్ 2020కి యూనియన్ బ్యాంక్‌లో విలీనీకరణకు పూర్వం దేశ విదేశాలలో మూడు వేల శాఖలకు విస్తరించి మూడు లక్షల కోట్ల రూపాయలు వ్యాపారం నడిపిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, పారిశ్రామిక, వ్యాపార, రంగాల విస్తరణలో ఆంధ్ర బ్యాంక్ ఆర్థిక భాగస్వామ్యం వహించి గణనీయమైన పాత్ర పోషించిందని తెలియజేశారు.యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ కుందన్‌లాల్ మాట్లాడుతూ బ్యాంకు పురోభివద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర గణనీయమని వారి సమస్యల సత్వర పరిష్కారానికి కషి చేస్తున్నట్లు తెలియజేశారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రా బ్యాంక్ మానస పుత్రిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ గ్రామీణ ప్రజల వ్యవసాయ, పారిశ్రామిక, ఆర్థిక అభివద్ధికి కషి చేస్తున్నట్లు చెప్పారు.సభకు ఆంధ్ర బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కె.హరిబాబు అధ్యక్షులు వహించగా, విశ్రాంత అధికారులు పి.శ్రీనివాస్, బి.ఎస్.రామారావు, వి బ్రహ్మానందరెడ్డి, నీలమణి పాటిల్, శ్రీనివాస్ శాస్త్రి, బివివి కొండలరావు, ఎంబి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మాధురి నల్లపనేనిని సన్మానిస్తున్న అధ్యాపకులు

ఉద్యోగావకాశాలపై మలినేనిలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో విఎల్ఎస్ఐ విభాగంలో ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఇన్వేకాస్ సీనియర్ డైరెక్టర్ మాధురి నల్లపనేని పాల్గొని మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో మంచి నైపుణ్యం విద్యార్థులకు సెమీ కండక్టర్, చీప్ డిజైన్ కంపెనీలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంతో ధీటుగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ రంగంలో అవకాశాలు పొందాలి అంటే ఎలక్ట్రానిక్స్ కోర్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుత రోజుల్లో విఎల్ఎస్ఐ రంగంలో నైపుణ్యం కలిగిన సంస్థలు మన గుంటూరు, విజయవాడలలో కూడా ఉన్నాయని, ఈ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ విజయసారధి తదితరులు పాల్గొన్నారు.